క్లుప్తంగా

26న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

చిల్పూరు: మండల క్లస్టర్–2 (మల్కాపూర్) బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని ఈనెల 26న పల్లగుట్టలో నిర్వహించనున్నట్లు పార్టీ నియోజకవర్గం కన్వీనర్, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు పల్లగుట్టలో మంగళవారం సమ్మేళన సభాస్థలిని పరిశీలించారు. అనంతరం చైర్మన్ స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ సమ్మేళనానికి 4 వేల మంది కార్యకర్తలు హాజరవుతారని, అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, పార్టీ అధ్యక్షుడు రమేష్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, వేల్పుల గట్టయ్య, రత్నాకర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కుంచాల సంపత్‌రాజు పాల్గొన్నారు.

అలరించిన 'కాశీ రామక్క కథ'



బచ్చన్నపేట: మండలంలోని నారాయణపురంలో నిర్వహిస్తున్న బీరప్ప పండుగలో భాగంగా మంగళవారం ఒగ్గు బీర్ల పూజారులు ఘనంగా కాశీ రామక్క కథను చెప్పారు. దేవుళ్ల వేషధారణలతో కథలను కళ్లకు కట్టినట్లు వినిపించి అలరించారు. అనంతరం పట్నం వేసి పూజ చేశారు. నర్సింహులు, కొమురయ్య, సత్తయ్య, మల్లయ్య, సిద్దులు, ధర్మేందర్, సాయి మల్లయ్య, బాలయ్య, రాములు, కిష్ట య్య, భీమేష్, బుచ్చి మల్లయ్య, శ్రీనివాస్, ఒగ్గు, బీర్ల పూజారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రమేష్‌రాజా అరెస్టు అప్రజాస్వామికం

పాలకుర్తి టౌన్: ప్రజా పోరాటాలకు సారథ్యం వహిస్తున్న సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా, మండల కార్యదర్శి జీడి సోమయ్యలను అప్రజాస్వామిక పద్ధతిలో అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రజిత, జీడి సోమయ్య, శివప్రసాద్, సారయ్య పాల్గొన్నారు.

స్మృతి వనం ఏర్పాటు చేయాలి



పాలకుర్తి: కుల వివక్షతో నాలుగేళ్ల క్రితం హత్యకు గురైన మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన శుస్మిత, దేవర్ష్‌ల సమాధిని స్మారక స్మృతి వనంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అసమానతల కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు అన్నారు. మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు గురిమిల్ల రాజు, నాయకుడు బండారి లక్ష్మయ్యలు మృతుల సమాధుల వద్ద నివాళులర్పించి మాట్లాడారు. తల్లి కందిక కోమల, సరోజన, గుమ్మడి రాజుల సాంబయ్య, సీపీఐ ఎం ఎల్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజ్, జై భీం, పూలే, కిరణ్, విజయ, చక్రవర్తి, గోవింద్,మోహన కృష్ణ, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం బోల్తా..

తరిగొప్పుల: ధాన్యం బస్తాల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన మండలపరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అక్కరాజుపల్లికి చెందిన అంకం ఆనందం ప్రైవేట్‌గా వడ్ల కొనుగోలు చేస్తుంటాడని తెలిపారు. ఈ క్రమంలో సోలిపూర్ గ్రామానికి చెందిన రైతు పాండ్యాల రాజు వద్ద ధాన్యం కొనుగోలు చేశాడని తెలిపారు. ధాన్యం బస్తాలు డీసీఎంలో లోడ్ చేసి తరలిస్తుండగా సోలిపూర్ శివారులో అదుపుతప్పి బోల్తా పడినట్లు తెలిపారు. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

దేవరుప్పుల: విద్యుదాఘాతంతో కాడెద్దు మృత్యువాత పడిన సంఘటన మంగళవారం పడమటితండాలో చోటుచేసుకుంది. మండలంలోని పడమటితండాలో రైతు గుగులోతు కష్లీకి చెందిన కాడెద్దు మేత మేసుకుంటూ వెళ్తూ ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తాకి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిందని, కాడెద్దు మృతితో తనకు రూ.50 వేల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసింది. కాడెద్దు మృతికి విద్యుత్ శాఖ అధికారులు బాధ్యత వహించి నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేసింది.

కంచనపల్లిలో ఆవు..

రఘునాథపల్లి: విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన కంచనపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సుంచు సుధాకర్ తన ఆవును కేమిడి శ్రీశైలం వ్యవసాయ బావివద్ద మేపుతుండా కిందకు ఉన్న విద్యుత్ ట్రా న్స్‌ఫార్మర్ వద్ద ఆవు మేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రూ40 వేల విలువైన ఆవు మృతిచెందిందని, ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలన్నారు.

క్రమబద్ధీకరణపై జేపీఎస్‌ల హర్షం



జనగామ రూరల్: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే



స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న జేపీఎస్‌లు

జనగామ రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపై జేపీఎస్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని జేపీఎస్‌లు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని మర్యాదపూరంగా కలిశారు. ఎమ్మెల్యే అధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అందరిని అభివృద్ధి పర్చాలనే కోరిక ముఖ్యమంత్రికి ఉందని, ఇందులో భాగంగానే ఉద్యోగుల సమస్యలు పరిష్కారిస్తున్నారని అన్నారు. జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయడం అభినంధనీయమన్నారు. మండల జేపీఎస్ నాయకుడు ముప్పిడి రాజు, కన్న రాజు, రేణుక, మధు, ప్రఫుల్, దిలీప్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి జేపీఎస్‌లు పాలాభిషేకం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్, రఘునాథపల్లి మండలాలకు చెందిన జేపీఎస్‌లు ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేపీఎస్‌ల స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు లకావత్ సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేపీఎస్‌ల జిల్లా అధ్యక్షుడు విజయ్, గౌరవ అధ్యక్షుడు శ్రీరంగారెడ్డి మాట్లాడారు. జేపీఎస్‌ల జఫర్‌గఢ్, చిల్పూరు, రఘునాధల్లి మండలాల అధ్యక్షులు రాజు, తిరుమల్, మహేష్, జేపీఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

పాలకుర్తి: జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దేవరుప్పుల: సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు మంత్రి దయాకర్‌రావు సారథ్యంలో తమ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ శ్రీకారం చుట్టడంపై జేపీఎస్‌లు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సీనియర్ పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, సంతోషిని, పాండు, మధు, అంజలి, ఎంపీఓ సురేష్ కుమార్, జేపీఎస్ మండల ప్రతినిధులు అమరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన మేరకు మంగళవారం మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ వద్ద కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, భాస్కర్, సంతోష్, సందీప్, రమేష్‌రెడ్డి, సాయిబాబా, నర్సింహ, సుజల, త్రివేణి, భానుప్రియ, మౌనిక, శ్రీలత, రాధిక పాల్గొన్నారు.



దేవరుప్పులలో..



రఘునాథపల్లి: ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జేపీఎస్‌లు



పాలకుర్తిలో..

జూన్ 4న లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో శ్రీవేల్పుగొండ కొండపై వెలసిన లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని జూన్ 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు పాడిచెటి వెంకటాచార్యులు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా లక్ష్మీనర్సింహస్వామి జయంతిని పురష్కరించుకొని స్వామి వారి జయంతి ఉత్సవంతో పాటు కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. జూన్ 1న లక్ష్మీనర్సింహస్వామి జయంతిని నిర్వహించి 4న కల్యాణాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దుర్గామాతకు పూజలు



పాలకుర్తి టౌన్: మండలంలోని టీఎస్‌కే తండా, మైలారం గ్రామాల్లో జరిగిన దర్గామాత ఉత్సవాల్లో మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయార్‌రావు పాల్గొని పూజలు నిర్వహించారు. సర్పంచ్‌లు ధరవత్ బాలనాయక్, గుగులోత్ లక్‌పతి, మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, ఎంపీటీసీ పుస్కూరి కళింగ రావు, స్థానిక నాయకుల పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు



ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రత్యేక రాష్ట్రంలోనే దివ్యాంగులకు సరైన గుర్తింపు లభిస్తున్నదని.. వారి ఆత్మగౌరవాన్ని కాపాడాటానికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శారీరక దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత ట్రైసైకిళ్లను మంగళవారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం డీడబ్ల్యూఓ జయంతి అధ్యక్షతన ఏర్పాటు చేసి సమావేశంలో మాట్లాడారు. దివ్యాంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, ఎంపీపీ కందుల రేఖ, ఘన్‌పూర్ సర్పంచ్ సురేషకుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, దయాకర్, సీడీపీఓ ఫ్లోరెన్స్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గణేష్, ఎల్.చిరంజీవి పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం బాసట



దేవరుప్పుల: చెక్కులు పంపిణీ చేస్తున్న సర్పంచ్‌లు

దేవరుప్పుల : రాజకీయాలకతీతంగా పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని సర్పంచ్‌లు మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, పోతిరెడ్డి బెల్లినాలీనారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నీర్మాల, కడవెండిలో మంత్రి దయాకర్‌రావు సహకారంతో మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. బీఆర్‌ఎస్ మండల నాయకులు పళ్ళ సుందరం రెడ్డి, ఎపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు నరసింహులు, భిక్షపతి, రైతుకోఆర్డినేటర్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కొడకండ్ల: పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీముభారక్‌ల ద్వారా సీఎం కేసీఆర్ మేనమామగా సాయం చేస్తున్నాడని ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ అందె యాకయ్య, సర్పంచ్, ఎంపీటీసీలు మదుసూదన్, కుందూరు విజయలక్ష్మీ అన్నారు. మంగళవారం మండలకేంద్రానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను గ్రామ పంచాయతీ వద్ద పంపిణీ చేశారు. ఎంపీడీఓ సురేందర్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, ఎపీఓ కుమారస్వామి, ఉపసర్పంచ్ రమేష్, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చెదరని ముద్ర వేసిన వైఎస్



కరపత్రాలతో ప్రచారం చేస్తున్న చింతకింది శ్రీహరి

కొడకండ్ల: రైతులకు రుణమాఫీ, ఫీజు రియింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి ఎనలేని సంక్షేమ పథకాలను అమలు చేసిన దివంగత నేత, మాజీ సీఎం వైఎస్‌ఆర్ పేదల గుండెల్లో చెదరని ముద్ర వేసుకొన్నాడని వైఎస్సార్ టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి అన్నారు. మంగళవారం ఏడునూతులలో ఇంటింటికి వైఎస్సార్ టీపీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకొన్న తెలంగాణలో ప్రజల ఆశలు ఆడియాసలైనాయని, తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో కల్వకుంట్ల కుటుంబమే బాగుపడింది తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. షర్మిలతోనే తెలంగాణలో వైఎస్ సంక్షేమ రాజ్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఉప్పలయ్య, రాజు, ప్రవీణ్, వెంకన్న పాల్గొన్నారు.

అందరికీ ఇంగ్లిష్ భాష అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రావు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రస్తుత సమాజంలో ఇంగ్లిష్ భాష నేర్చుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరం.. ప్రధానంగా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు అందిపుచ్చుకునేలా దోహదపడుతుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్‌రావు అన్నారు. శివునిపల్లి జెడ్పీఎస్ఎస్‌లో టీఎస్‌యూటీఎఫ్, పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతుల ముగింపు సమావేశం మంగళవారం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, అకడమిక్ సెల్‌కన్వీనర్ తోట వెంకటేశ్వర్లు, కోర్సు డైరెక్టర్లు గుండె కనుకయ్య, ఆవుల అమర్‌నాథ్, బేతి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వడగళ్ల వాన.. తడిసిన ధాన్యం



వడగళ్లు

రఘునాథపల్లి: మండల పరిధి పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఆకస్మాత్తుగా కురిసిన వడగళ్ల వానకు ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి పోయింది. రఘునాథపల్లి, దాసన్నగూడెం, కోమళ్ల, ఎల్లారెడ్డిగూడెం, గోవర్ధనగిరి, కంచనపల్లి, నిడిగొండ, ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్‌లో దాన్యం రాసులపై కప్పిన పరదాలు ఈదురు గాలుల దాటికి కొట్టుకుపోవడంతో వడ్లు తడిశాయి. రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నా కేంద్రాల నిర్వాహకులు గన్నీ బస్తాలు ఇవ్వడం లేదని, అద్దెకు తెచ్చిన పరదాల కిరాయి తడిసి మోపడవుతోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోళ్లు త్వరగా చేపట్టాలి



స్టేషన్‌ఘన్‌పూర్: ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన చేయాలని, వెంటవెంటనే మిల్లులను తరలించాలని నిర్వాహకులను తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ ఆదేశించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌ఘన్‌పూర్, నమిలిగొండ, సముద్రాల, పాంనూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు, కొనుగోలు కేంద్రాలతో నిర్వాహకులతో మాట్లాడారు. రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు. ఆయన వెంట ఐకేపీ ఏపీఎం కవిత ఉన్నారు.

పురస్కారం అందుకున్న రాములు



పాలకుర్తి టౌన్: మండలంలోని తీగారం గ్రామానికి చెందిన పోగు అయోధ్యరాములు ఆది వారం జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు నగరంలో ఇటీవల శ్రీశ్రీ అంతర్జాతీయ కళావేదిక ఆధ్వర్యంలో 119వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు రాములు కవితకు శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా తీగారం గ్రామస్తులు అయోధ్య రాములును అభినందించారు.

అనుమతి లేని వాహనాలు నడుపొద్దు

నర్మెట: అనుమతి లేని వాహనాలను నడుపొద్దని ఎస్సై అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ట్రాక్టర్ యూనియన్ సభ్యులతో ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడుపొద్దని చెప్పారు. వాహ నాలకు అన్ని అనుమతి పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

బియ్యం అందజేత

బచ్చన్నపేట: మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్ గ్రామానికి చెందిన శంకర్‌ల కూతురు వివాహానికి బీజేపీ జనగామ నియోజకవర్గ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్ 25 కిలోల బియ్యాన్ని అందించారు. మంగళవారం బియ్యాన్ని అందించిన అనంతరం మాట్లాడారు. నాయకులు పాండు, శ్రీనివాస్, రాములు నరేష్, గణేష్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ..

రఘునాథపల్లి: మండలంలోని మేకలగట్టు గ్రామానికి చెందిన బొట్ల కిషన్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ సీఎం ఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేయగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జిల్లా రైతుబంధు సభ్యుడు మారుజోడు రాంబాబుల చొరవతో ఎల్‌ఓసీ మంజూరైంది. ఈ మేరకు మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీని మంగళవారం సర్పంచ్ గడ్డమీది సంధ్యారాణికిరణ్‌గౌడ్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు చింతల నరేష్ పాల్గొన్నారు.

దారి చదును చేసిన సర్పంచ్

నర్మెట: మండల కేంద్రం నుంచి తరిగొప్పుల గ్రామానికి వెళ్లే పాత రహదారి పిచ్చి మొక్కలు, గుంతలతో నిండి ఉండడంతో సర్పంచ్ ఆడెపు కమలాకర్‌రెడ్డి సొంత ఖర్చులతో చదును చేయించారు. మంగళవారం డోజర్‌తో రోడ్డును చదును చేసి వాహనాలు రాకపోకలకు అనువుగా చేశారు. స్వంత ఖర్చులతో రోడ్డును చదును చేసిన సర్పంచ్ కమలాకర్‌రెడ్డిని పలువురు అభినందించారు.

అన్నదానం

జనగామ రూరల్: వాసవీ వనిత క్లబ్ గ్రేటర్ జనగామ సభ్యులు తాళ్లపల్లి దేవిక వాసు పెళ్లి రోజు సందర్భంగా మంగళవారం పట్టణంలోని రాజరాజేశ్వరీ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. గుట్ట వెంకటేశ్వర్లు, వరోధిని, నాగమణి, సోమరాజు ఉన్నారు.

సర్పంచ్‌ను ఆదుకోండి



చికిత్స పొందుతున్న సర్పంచ్

బచ్చన్నపేట: బసిరెడ్డిపల్లి సర్పంచ్ బాలగోని పర్శ రాములు గౌడ్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని ఆయనకు తోడ్పాటును అందించి ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. మంగళవారం గ్రామస్తులు మాట్లాడుతూ పర్శరాములు సర్పంచ్‌గా గెలిచినా ఆర్థికంగా ఓడిపోయాడని ఆయనకు ఆరోగ్యం సహకరించక అనారోగ్యం పాలయ్యాడని అన్నారు. ఆస్పత్రి బిల్లులు కట్టలేని స్థితిలో ఉన్నాడని, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఆయన చికిత్సకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాడని ఆయన చికిత్స నిమిత్తం పలువురుదాతలు సహకరించాలని కోరారు. ఆర్థిక సహాయం చేయదలచిన వారు 9849527910కు ఫోన్ పే చేసి ఆదుకోవాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాయకులు

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా తక్షణమే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. కోత విధిస్తున్న మిల్లర్లపై చర్య తీసుకోవాలన్నారు. కోండల్‌రెడ్డి, రేపాల కోటేశ్వర్ రావు, యాదగిరి, దుర్గాచలం, అంబాల సంపత్, రామ్‌జీ, మహేష్, బస్వరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి



వైద్యులతో మాట్లాడుతున్న సర్పంచ్ దివ్య

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల అంధత్వ నివారణకు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను గ్రామస్తులు వినియోగించుకోవాలని మండలంలోని కేసిరెడ్డిపల్లి సర్పంచ్ మల్లవరం దివ్యారెడ్డి అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. శిబిరాల్లో ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమున్న వారికి కంటి అద్దాలను, మందులను అందిస్తారని చెప్పారు. ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, ఉప సర్పంచ్ నీల మధు, వైద్యులు మమత, కృష్ణమూర్తి, అరుణ, ఏఎన్ఎం సునంద, సులోచన, అంజుమ్, విజయ, రమ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్మెట: రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు చాడ వెంకట్ రెడ్డి కోరారు. మండలకేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన నాయకులతో కలిసి వాల్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదని, రెడ్లలో ఎంతోమంది నిరుపేదలున్నా వారి సంక్షేమానికి ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 1న మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రెడ్లు అధికసంఖ్యలో హాజరు కావాలన్నారు. జేఏసీ నాయకులు ఆరుట్ల లోకమంతా రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు చిర్ర వెంకట్ రెడ్డి, కార్యదర్శి చంద్రారెడ్డి, సభ్యులు నాగిరెడ్డి, నారాయణరెడ్డి, శేఖర్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆహ్వానం

చిల్పూరు: ఈ నెల 31వ తేదీ నుంచి జూన్ 4వరకు నిర్వహించే పెద్దమ్మతల్లి ఉత్సవాలకు హాజరు కావాలని మంగళవారం ఎమ్మెల్యే రాజయ్యకు నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ బాలరాజు, దేవాలయ చైర్మన్ జంగిటి లింగయ్య, పెండ్యాల నాగరాజు, దారం రాజన్‌బాబు, కొంరయ్య, కోటేశ్వర్, రాజేష్ ఉన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



జనగామ: జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం టీపీసీసీ రాష్ట్ర క్యాంపెయినర్, పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్దిరాములు, బొట్ల నర్సింగ రావు, పట్టూరి శ్రీనివాస్, ఏ. లక్ష్మయ్య, పిట్టల సతీష్, జాయ మల్లేష్, బండారు శ్రీనివాస్, ఎండీ గౌస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అనిల్, సత్యనారాయణ, శ్రీనివాస్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Notice is hereby given on behalf of my client **Smt. Thatiparthy Sumanjari, W/o Timothy,** R/o. H.No. 1-2-62/1, Geetha Nagar, Jangaon Town & District, who is the rightful owner of the house property bearing H.No. 1-2-62/1 & 1-2-63 (corresponding old house number 1-2-36/8) with an extent of 170.82 Sq.Yards situated at Geetha Nagar, Jangaon Town & District covered under a registered sale deed in Doc. No. 4940/2022, registered at SRO, Jangaon by virtue of her purchase through a link document vide Document No. 934/1987, registered at SRO Jangaon from her vendor. My client states that she has been lost the said original link document and she made her efforts to trace the said document, but it is lost beyond recovery. Any person/s having found the above mentioned original registered link document vide Document No. 934/1987 of my client's above mentioned house property is required to intimate to the below address:

Sd/- **Ms K. Sunitha Rani**, M.Sc., LL.M
Advocate
H.No. 4-1-48, Jangaon Town & District. Ph: 9705706033